చట్టాలపై అవగాహన ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 20 : వ్యవసాయవిత్తనాలు, పురుగుమందుల చట్టాలపై డీలర్లు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. డిప్లమా కోర్సుల్లో పరిజ్ఞానం పొందిన రైతులకు ఉపయోగపడేలా కృషి చేయాలని, కోర్సులు పూర్తిచేసిన డీలర్లకు అభినందించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దేశీ శిక్షణలో భాగంగా డిప్లమా కోర్సు పూర్తి చేసుకున్న 79 మంది విత్తన డీలర్లకు సర్టిఫికెట్లను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డిప్లమా ఇన్ అగ్రికల్చర్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ దేశీ పేరుతో అందించే ఈ కోర్సు కాల వ్యవధి ఒక ఏడాది అని, కేవలం డీలర్లను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన కోర్సుకు, పంటలకు ఉపయోగించే ఎరువులు, చీడపీడల నివారణకు వాడే పురుగు మందులకు ప్రామాణికం ఏంటీ, ఏ ప్రాతిపదికన వాటిని వినియోగించాలి, విక్రియించే డీలర్లకూ ఈ విషయంలో పూర్తి అవగాహన లేని పరిస్థితి ఉంటుందన్నారు. వీటన్నింటినీ పరిష్కారం దిశగా దేశీ కోర్సు అందుబాటులో ఉందన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయించే శాస్త్రీయమైన అవగాహన కల్పించే లక్ష్యంతో డిప్లమాకోర్సును కేంద్రవ్యవసాయశాఖ అంది స్తుందన్నారు. శిక్షణలో ముందుగా నేలరకాలు, వాటి స్వభావం, భూసంరక్షణ వంటి అంశాలను డీలర్లకు వివరిస్తారు. సేంద్రియ వ్యవసాయం గురించి అవగాహన కల్పిస్తారన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు చెప్పే విషయాల నుసరించడానికి అనువుగా ఉండడంతో తమవద్దకు వచ్చే రైతులకు వివరి స్తామంటున్నారన్నారు. జిల్లాలో 446 ఎరువుల డీలర్లు, 556 పురుగుల మందుల డీలర్లు ఉన్నారని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి జగదీశ్, మండలస్థాయి వ్యవసాయ అధికారులు, డిప్లమా కోర్సులు పూర్తి చేసుకున్న డీలర్లు పాల్గొన్నారు.

రామకృష్ణాచారి సేవలు మరువలేనివి

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 20 : విశ్రాంత తాసీల్దార్, కలెక్టరేట్ రెవెన్యూ భూ సేకరణ శాఖలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణా చారి మృతి జి ల్లా రెవెన్యూ శాఖకు తీరని లోటు అని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం మృతి చెందిన రామకృష్ణా చారి ఇంటికి కలెక్టర్ వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని నిర్మించిన, నిర్మించనున్న ప్రాజెక్టులు, రహదారులు, వివిధ అభివృద్ధి పనుల కోసం సేకరించే భూసేకరణ శాఖలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణాచారి మృతి చెందడం రెవెన్యూ శాఖకు తీరని లోటు అని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ అధికారులు ఉన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ గిరిజన సంఘం కార్యదర్శి శంకర్ నాయక్

ఆర్డీవో మాధవికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అచ్చంపేటటౌన్, డిసెంబర్ 20 : అర్హులు కాని వారికి ఏజెన్సీ సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మాధవికి తెలంగాణ గిరిజన సంఘం కార్యదర్శి శంకర్ నాయక్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతంలోని పదర, అమ్రాబాద్, బల్మూర్, లింగాల ప్రాంతాల్లో ఏజెన్సీ లంబాడీ, ఎరుకల వారికి ఏజెన్సీ దాదాపు 600 మందికి సర్టిఫికెట్లు ఇస్తూ మైదాన ప్రాంతంలో ఉండే దేవరకొండ, చందంపేట, మిర్యాలగూడ మైదాన ప్రాంత గిరిజనులకు ఏజెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడంతో ఏజెన్సీ ప్రాంతంలో ఉండే గిరిజనులకు అన్యాయం జరిగిందని అచ్చంపేట ఆర్డీవో మాధవికి వినతిపత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా క్షేత్ర స్థాయిలో విచారణ చేసి ఎవరైతే ఏజెన్సీ సర్టిఫికెట్ ఇచ్చారో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలు రాని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం తాలూకా కార్యదర్శి దగ్గనాయక్, గిరిజన నాయకులు లక్ష్మణ్, బాలు, వెంకట్రావు పాల్గొన్నారు.

బలగం మొగులయ్య ఘన నివాళి

మొగులయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 20: జానపద కళాకారుడు బలగం మొగులయ్యకు శుక్రవారం మండల కేంద్రంలో బుడగ జంగాల సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కృష్ణయ్య మాట్లాడుతూ జానపద కళారంగంలో ఎన్నో అవార్డులను అందుకొని జానపద కళారంగాన్నికి ఎనలేని గుర్తింపు తీసుకొని వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, యాదగిరి, నరహరి, సహదేవుడు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 20 : కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో దవాఖాన సూపరింటెండెంట్ శివరాం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కేక్ కట్ చేసి వైద్య సిబ్బందికి పంచారు. కార్యక్రమంలో వైద్యులు రాములు, స్వర్ణలత, యశోద, అన్నపూర్ణ, వసంత, విష్ణు, శివ, ఉదయ్, స్వప్న, శిరోమణి, జాయ్‌మెర్సీ, కవిత, కావ్య తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **AVIRINENI THIRUPATHI RAO** S/o **AVIRINENI KRISHNA RAO,** H.No: 4-3/B, Thummanpet Village, Balmoor Mandal, Nagarkurnool Dist., I have changed my name **AVIRNENI THIRUPATHI RAO** S/o **AVIRNENI KRISHNA RAO,** H.No: 4-3/B, Thummanpet Village, Balmoor Mandal, Nagarkurnool Dist. vide affidavit date 20-12-2024 Notary, G. Sudhakar, Advocate. Passport No.X8380762.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

- కేంద్రహోంమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి
- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

పెద్దకొత్తపల్లి : కేంద్ర మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత నాయకులు

నాగర్‌కర్నూల్‌టౌన్/వంగూరు/పెద్దకొత్తపల్లి/తాడూరు/కల్వకుర్తి రూరల్/పెంట్లవెల్లి, డిసెంబర్ 20 : పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను తీవ్రంగా కలిసి వేశాయని, కేంద్ర హోంమంత్రి పదవి నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని కోరుతూ శుక్రవారం ఆయా ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్‌ను అభిమానించే కోట్లాది మంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజల మనోభావాలు అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేసే వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్‌షా అనుచితవ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ వంగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అదేవిధంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఆయా పార్టీల నాయకు లు కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. తాడూరు మండల కేంద్రంలో మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, మండలాధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో కేంద్రమం త్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. వెల్దండ మం డల కేంద్రంలోని జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్ర హం ఎదుట ఆయా సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా కేం ద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మలను దహనం చేశారు. అ లాగే కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్‌ను అవమానించడమంటే రాజ్యాంగాన్ని అవమానించడమేనని, కేంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే అరెస్ట్ చే యాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని పెంట్లవెల్లి మండల కేంద్రంలో మాలమహానాడు రాష్ట్ర నాయకుడు గోవురాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కొల్లాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సీ ఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రైతుసం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి రామయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, నాయకులు మధు, సత్యనారాయణ, కుర్మయ్య, శివ, వెంకటేశ్, బాలస్వామి, కృష్ణ, సీఐటీయూ మండల కార్యదర్శి శివరాములు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాలస్వా మి, నందు, జగన్, జంగయ్య, కృష్ణ, అశోక్, రమేశ్, శ్రీను, లక్ష్మయ్య, కృష్ణయ్య, మాలమహానాడు, ఎమ్మార్పీఎస్ నా యకులు వెంకటస్వామి, నాగబాబు, చెన్నకేశవులు, వెంకటయ్య, నరసింహ, పర్వతాలు, కుర్మయ్య, ఏపీ మల్లయ్య, ఆంజనేయులు, జంగయ్య, పరశురాములు, బా ల్‌రెడ్డి, బాలయ్య, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విం డో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ మోతీలాల్, వెంకటేశ్, గోపాలకృష్ణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌టౌన్ : నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

- డీఈవో రమేశ్‌కుమార్

కల్వకుర్తి రూరల్ : పలు రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

కల్వకుర్తిరూరల్, డిసెంబర్ 20 : విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించి వారిలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, తర్నికల్ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల ప్రతిభా పాఠశాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో కిచెన్‌షెడ్, వంట సామగ్రిని పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఫుడ్ మెనూ, సరకుల వివరాలను ఎస్‌వోను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఆహారం, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లను పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. ఆయన వెంట కోఆర్డినేటర్ వెంకటయ్య, ఎంఈవో బాసునాయక్ పాల్గొన్నారు.

మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 20 : పదో తరగతి విద్యార్థులను పదో పరీక్షలకు సబ్జెక్టు టీచర్లు ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం చేయాలని డీఈవో రమేశ్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వాహణకు ఎస్ఎస్‌సీ బోర్డు, ప్రభుత్వం గురువారం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో వచ్చే సంవత్సరం మార్చి 21వ తేదీ నుంచి జరుగనున్న పదో తగరతి పరీక్షల్లో మేరుగైన ఫలితాలు సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని సూచించారు. పదో తగరతి పరీక్షలకు 95 రోజులు మా త్రమే మిగిలి ఉందని, ఇక విద్యార్థులు పరీక్షలు రాయడానికి చదువుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలో ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతుల ద్వారా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. రానున్న పదో తరగతి ఫలితాల్లో నాగర్‌కర్నూల్ జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మాధ్యమాల 304 పాఠశాలల్లో ప దో తరగతి చదువుతున్న 10,55 3 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తే దీ వరకు పదో తరగతి పరీక్షలు జరుగనున్నాయని, ఈ పరీక్షలు ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగనున్నాయని డీఈవో పేర్కొన్నారు.

యువతి దుర్మరణం

చారకొండ, డిసెంబర్ 20: మూలమలుపుల వద్ద అదుపుతప్పి బైక్‌పై నుంచి కింద పడి ఓ యువతి దుర్మరణం చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్సై శంషోద్దీన్ కథనం ప్రకారం భవనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన యువకుడు వెలకుర్తి హర్షవర్ధన్‌చారి, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన యువతి పెరమల్ల పావని (22), ఇద్దరూ కలిసి ఉదయం పల్సర్ బైక్‌పై జడ్చర్లకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి మండలంలోని సారంబడండతండా మూలమలుపు వద్ద అదుపుతప్పి ర్యాంపునకు బలంగా ఢీకొట్టారు. దీంతో పావనికి తలకు తీవ్రంగా గాయాలై అక్కడిక్కడే మృతి చెందింది. హర్షవర్ధన్‌చారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనంలో కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తాడూరు, డిసెంబరు 20 : రైతుకు సంబంధించిన వ్యవసాయ బోరు వద్దకు విద్యుత్ కనెక్షన్ సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన తాడూరు మండల పరిధిలోని పర్వతాయిపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం తుమ్మలసూగురు గ్రామానికి చెందిన శంకర్(30)చుట్టుపక్కల గ్రామాల్లో చిన్న చిన్న విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు స్థానికంగా ఉండి సరి చేస్తూ ఉంటాడు. గురువా రం సాయంత్రం కుమ్మెర గ్రామానికి చెందిన శ్రీశైలం అనే రైతుకు సంబంధించిన భూమి పర్వతాయిపల్లి గ్రామ శివారులో ఉండడంతో విద్యుత్ మోటారుకు సంబంధించిన వైర్లను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. హుటాహుటిన శంకర్‌ను నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి హైద్రాబాద్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా శుక్రవారం తెల్లవా రుజామున మృతి చెందాడు. దీంతో మృతుడి భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గురుస్వామి తెలిపరు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై కేసులు

అచ్చంపేట, డిసెంబర్ 20 : పాలన చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలుచేయలేక ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ కక్షతో సీఎం రేవంత్‌రెడ్డి అక్రమ కేసు నమోదు చేయించి పైశాచిక అనందాన్ని పొందాలనుకుంటున్నారని అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, మైనార్టీనేత అమినొద్దీన్, అమ్రాబాద్ సింగిల్‌విండో డైరెక్టర్ శంకర్‌మాదిక, వంశీనాయక్, ప్రవీణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ బద్నాం రాజకీయాలకు పాల్పడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలపై నిలదీస్తుండడాన్ని ఓర్వలేక ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఇలాంటి కుట్రలకు భయపడేది లేదని న్యాయబద్ధంగా ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

పైపులైన్లు ధ్వంసం.. ఫిర్యాదు చేసిన రైతులు..

ధ్వంసమైన పైపులైన్లు

కోడేరు, డిసెంబర్ 20: మండలంలోని బావాయిపల్లికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి, కాశీం, రాముడు, కృష్ణయ్య, ఇంజమూరి నిరంజన్, కాశిరెడ్డి అనే రైతుల పొలాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేసుకున్న పైపులైన్లను జేసీబీతో ఆదే గ్రామానికి చెందిన నక్కశంకరయ్య ధ్వంసం చేసినట్లు శుక్రవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు విలేకరులతో మాట్లాడుతూ మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా గుడిపల్లి రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధాన కాల్వ నుంచి 18 ఏండ్ల కిందట ఆరుగురు రైతులం కలిసి సాగనీటి కోసం పైపులైన్లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. నాటి నుంచి నేటి వరకు పైపులు మంచిగానే ఉన్నాయని గడిచిన ఎన్నికల అనంతరం నక్క శంకరయ్య తమపై కక్షతో ఆయన పొలంలో నుంచి వెళ్తున్న పైపులైన్లను రెండురోజుల కిందట ధ్వంసం చేశాడని వారు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కోడేరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. పంటలకు నీరు అందించడానికి ఏర్పాటు చేసుకున్న పైపులైన్లను ధ్వంసం చేయడంతో నీటి సౌకర్యం నిలిచిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎస్సై గోకారిని ఫోన్‌లో ప్రయత్నించగా లిఫ్టు చేయలేదు.

ఏపీజీవీబీ సేవలకు అంతరాయం

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 20: ఆంధ్రప్రదేశ్ వికాస్ బ్యాంక్ సేవలకు ఈ నెల 28 నుంచి 31 వరకు అంతరాయం ఉన్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా రిజనల్ మేనేజర్ రంజిత్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం బ్యాంకు సేవలు రెండు రాష్ట్రాల్లో విడిగా సేవ లు అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో బ్యాంకింగ్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఉంటుందన్నారు.

ఖాతాదార్ల అకౌంట్ నెంబరులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. కానీ యూపీఐ టీజీబీగా మార్చుకోవాలన్నారు. ఈ మార్పులను వినియోగదారులు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం సహాయ నిధి మెరుగైన వైద్యానికి భరోసా

చెక్కు అందజేస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, డిసెంబర్ 20 : సీఎం సహాయ నిధి మెరుగైన వైద్యానికి భరోసా అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండలం గాన్‌గట్టుతండాకు చెందిన ఆంజనేయులు కూతురు శ్రేయాన్సీ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో గోళి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.51వేలు సీఎం సహాయ నిధి చెక్కును బాధితుడు ఆంజనేయులుకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సతీశ్, శివ, ఇస్మైల్, యాదగిరి, సాయి, గిడ్డు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు అరెస్టు

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 20 : ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని చలోప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న ఆటోయూనియన్ నాయకులను వెళ్లకుండా ముందుస్తుగా సీపీఐ, సీపీఎం నాయకులు అరెస్టు చేశారు. శుక్రవా రం తెల్లవారు జామున పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐ నాయకులు ఎండీ యూసుఫ్, సీపీఎం నాయకులు శివవర్మ, ఆటోకార్మికులు శంకర్, దామోదర్, సలీం, జీపు డ్రైవర్‌లు తదితరులు ఉన్నారు.

అనీమియా వ్యాధి పరీక్షల నిర్వహణ

అమ్రాబాద్, డిసెంబర్ 20 : మండలంలోని ఎల్మపల్లి మినీ గురుకులం పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు డాక్టర్ భవితేజ్ ఆధ్వర్యంలో సికిల్‌సెల్ అనీమియా వ్యాధి పరీక్షలను నిర్వహించారు. విద్యార్థుల రక్త నమూనాలను సేకరించి రిపిడ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం సికిల్‌సెల్ అనీమియా వ్యాధి గురించి వైద్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లింగమ్మ, వైద్యులు హరిత, గోపయ్య, ప్రసన్న, చంద్రకళ, భారతి, ఆశ కార్యకర్తలు జ్యోతి, అంజమ్మ, బాలకిష్టమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

అవకతవకలపై తాసీల్దార్‌కు ఫిర్యాదు

కొల్లాపూర్‌రూరల్, డిసెంబర్ 20 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, వివిధ గ్రామాల్లో వడ్ల బీట్లల్లో వడ్ల తూకంలో జరుగుతున్న అవకతవకాలపై, లావు వడ్లకు రూ.500లు బోనస్ వర్తింపజేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గోవిందర్‌రెడ్డికి వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సం దర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతు లు పండించిన పంటను అమ్మకానికి తీసుకొస్తే ధాన్యం తూకంలో అధికారులు వ్యవసాయ మార్కెట్‌లో అవతవకాలు పాలుపడుతున్నారు. ఈ విషయాన్ని అధికారులకు చెప్పినా పట్టించుకోడం లేదని వారు తెలిపారు. సన్న వడ్లతోపాటు లావు వడ్ల కూడా రూ.500లు బోనస్ వర్తింప చేయాలని కోరారు. అదేవిధంగా ఎండిన కూడా హమాలీలు లేక సకాలంలో కాంట చేయకపోతే ఆకాల వర్షాలు కురుస్తే రైతులు తీవ్రంగా నష్టం పోతున్నారని కావున ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేస్తూ రెవెన్యూ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గోవింద్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటస్వామి, నాయకులు సురేందర్, అశోక్, శేఖర్, ఎల్లయ్య, సత్యనారాయణ, నరేశ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 20 : రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు మండల కేంద్రంలో జెడ్పీ పాఠశాల విద్యార్థి ఎంపికయ్యారు. ఇటీవల కల్వకుర్తి పట్టణంలో జరిగిన అండర్ 14 విభాగం డిస్కస్ త్రో పోటీల్లో మండల కేంద్రానికి చెందిన జెడ్పీ పాఠశాలలో శేఖర్ ద్వితీయస్థానంలో నిలిచి ఈ నెల 31వ తేదీన వరంగల్ జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు.

సమస్యలను పరిష్కరించాలి

దోమలపెంట, డిసెంబర్ 20 : మండలంలోని శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రంలో షిఫ్ట్ డివిజన్‌లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని జెన్‌కో 1535 యూనియన్ రాష్ట్రఉపాధ్యక్షుడు లవకుమార్ అన్నారు. శుక్రవారం జెన్కో ఎస్ఈ ఓయండ్ఎమ